# Paper - I

# GENERAL ESSAY

**Time : 3 Hours** **Max. Marks : 150**

---

**Note :**
(1) The candidate has to write **three** essays, choosing one essay from each section compulsorily.
(2) Each Section has **three** Questions with internal choice.
(3) Each Question carries **50** marks.
(4) The Question Paper is set in English and translated into Telugu.
(5) The English version will be considered as the authentic version for valuation purpose.
(6) Write the answers only in the space provided below the each question which is printed in the Answer Script. Any deviation will not be considered for valuation.

**సూచనలు :**
(1) అభ్యర్థి ప్రతి విభాగం నుండి ఒక్క వ్యాసాన్ని తప్పనిసరిగా ఎంచుకొని మొత్తం మూడు వ్యాసాలను రాయాలి.
(2) ప్రతి విభాగంలో అంతర్గత ఎంపిక విధానంలో మూడు ప్రశ్నలు ఇవ్వబడ్డాయి.
(3) ప్రతి ప్రశ్నకు **50** మార్కులు కేటాయించబడ్డాయి.
(4) ప్రశ్నా పత్రం ఇంగ్లీషులో తయారుచేయబడి, తెలుగులోనికి అనువదించబడినది.
(5) మూల్యాంకనం కొరకు ఇంగ్లీషులో ఇవ్వబడిన ప్రశ్నా పత్రాన్ని ప్రామాణికంగా పరిగణిస్తారు.
(6) సమాధాన పత్రంలో ప్రచురించబడిన ప్రతి ప్రశ్న క్రింద ఇవ్వబడిన ఖాళీ ప్రదేశంలో మాత్రమే సమాధానాన్ని రాయాలి. ఈ సూచనను ఉల్లంఘించినచో అట్టి సమాధానం మూల్యాంకనం చేయబడదు.

---

## SECTION – I

1. Write a critical essay on violation of human rights. What measures do you suggest to protect human rights in times of crisis ?
మానవ హక్కుల ఉల్లంఘనపై విమర్శనాత్మక వ్యాసం రాయండి. సంక్షోభ సమయాల్లో మానవ హక్కుల పరిరక్షణకు మీరిచ్చే సలహాలేమిటి ?

2. What are global initiatives implemented by the United Nations for sustainable development ? Discuss.
సమ్మిళిత అభివృద్ధికి సంబంధించి ఐక్యరాజ్య సమితి ప్రపంచ వ్యాప్తంగా తీసుకున్న చర్యలేమిటో చర్చింపుము ?

3. Critically examine the measures taken by the Indian government for improvement of food security.
ఆహార భద్రతను మెరుగుపరచడంలో భారత ప్రభుత్వం చేపట్టిన చర్యలను విమర్శనాత్మకంగా పరిశీలించుము.

## SECTION – II

4. Write an essay on 'War on Terror' in the light of 9/11.
9/11 నేపథ్యంలో 'టెర్రరిజంపై యుద్ధం' గురించి ఒక వ్యాసం రాయండి.

5. Write a critical essay on the existing laws/policies against sexual harassment of women at the workplace.
కార్యాలయాలు, పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపుల నిరోధ చట్టాలు, విధానాలపై విమర్శనాత్మక వ్యాసం రాయండి.

6. What does the Indian National Policy for Senior Citizens 2011 reveal about the changing Indian society ? Elaborate.
2011 లో భారత ప్రభుత్వం రూపొందించిన వయోవృద్ధుల జాతీయ విధానం మారుతున్న భారతీయ సమాజం గురించి తెలియచేసిన విషయాలను విశదీకరించుము.

## SECTION – III

7. What are the aims and objectives of the National Water Policy ? How are they reflected in the state water policies ? Explain.
భారత జాతీయ జలయోజన యొక్క లక్ష్యాలు, ఉద్దేశ్యాలు ఏమిటి ? వాటికి రాష్ట్ర జల విధానాలు ఎలా అద్దం పడుతున్నాయి ? వివరించండి.

8. Discuss the emergence of various cultural forms as tools of social mobilization in the Telangana statehood movement.
తెలంగాణా ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో వివిధ సాంస్కృతిక రూపాలు ప్రజా సమీకరణకు సాధనాలుగా ఎలా ఆవిర్భవించాయి ? చర్చించండి.

9. Urbanisation can create more opportunities and can erase social hierarchies. However, a massive move towards cities could create major challenges for the policy makers and the administrators. What are these challenges and what are your suggestions to address these challenges ?
నగరీకరణ అనేక అవకాశాలను కలిగించడంతో పాటు సామాజిక అంతరాలను తొలగిస్తుంది. కానీ భారీగా ప్రజలు నగరాలకు తరలి రావడం వల్ల ప్రణాళికలు రూపొందించే అధికారులకు, పరిపాలకులకు సవాళ్లు ఎదురవుతున్నాయి. ఆ సవాళ్లు ఏమిటి ? వాటిని పరిష్కరించేందుకు మీ సలహాలు ఏమిటి ?



www.allindiajobs.in

# Paper - II

**Time : 3 Hours** **Max. Marks : 150**

---

**Note :**

(1) The candidate has to answer **all 15** questions.

(2) Each Section has **five** questions with internal choice.

(3) Each Question carries **10** marks.

(4) The Question Paper is set in English and translated into Telugu.

(5) The English version will be considered as the authentic version for valuation purpose.

(6) Write the answers only in the space provided below the each question which is printed in the Answer Booklet. Any deviation will not be considered for valuation.

**సూచనలు :**

(1) అభ్యర్థి ఇవ్వబడిన అన్ని **15** ప్రశ్నలకు సమాధానాలు రాయాలి.

(2) ప్రతి విభాగంలో అంతర్గత ఎంపిక విధానంలో ఐదు ప్రశ్నలు ఇవ్వబడ్డాయి.

(3) ప్రతి ప్రశ్నకు **10** మార్కులు కేటాయించబడ్డాయి.

(4) ప్రశ్నా పత్రం ఇంగ్లీషులో తయారుచేయబడి, తెలుగులోనికి అనువదించబడినది.

(5) మూల్యాంకనం కొరకు ఇంగ్లీషులో ఇవ్వబడిన ప్రశ్నా పత్రాన్ని ప్రామాణికంగా పరిగణిస్తారు.

(6) సమాధాన పత్రంలో ప్రచురించబడిన ప్రతి ప్రశ్న క్రింద ఇవ్వబడిన ఖాళీ ప్రదేశంలో మాత్రమే సమాధానాన్ని రాయాలి. ఈ సూచనను ఉల్లంఘించినచో అట్టి సమాధానం మూల్యాంకనం చేయబడదు.

---

## SECTION – I

1. Compare and contrast the salient features of Indus and Vedic Civilisations.

**OR**

Assess the salient features of Jainism and Buddhism.

సింధు, వైదిక నాగరికతల లక్షణాలకు సంబంధించి పోలికలు, వ్యత్యాసాలను తెలపండి.

లేదా

జైన, బౌద్ధ మతాల ముఖ్య లక్షణాలను వివరించుము.

2. Examine the influence of Islam on Indian Culture, with suitable examples.

**OR**

Analyse the socio-economic conditions under the Vijayanagara rulers.

భారతీయ సంస్కృతిపై ఇస్లాం ప్రభావాన్ని సోదాహరణంగా పరిశీలించండి.

లేదా

విజయనగర రాజుల పాలనలో నెలకొన్న సామాజిక, ఆర్థిక పరిస్థితులను విశ్లేషించండి.

3. Critically examine the resistance of Indian powers against the British rule and the reasons for their failure.

**OR**

Bring out the significance of Gandhian era in Indian freedom struggle.

బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా స్వదేశీ పాలకులు జరిపిన పోరాటాన్ని విమర్శనాత్మకంగా పరిశీలించి, వారి వైఫల్యతకు గల కారణాలను తెలపండి.

లేదా

భారత స్వాతంత్ర్య పోరాటంలో గాంధీ శకానికి గల ప్రాముఖ్యతను వివరించండి.

4. Analyse the rise and features of anti-caste, Dalit and Non-Brahmin Movements in modern India.

**OR**

Compare and contrast the salient features of Brahma Samaj and Arya Samaj movements and their impact on the Indian Society.

ఆధునిక భారతావనిలో కుల వ్యతిరేక, దళిత, బ్రాహ్మణేతర ఉద్యమాల ఆవిర్భావం, లక్షణాలను విశ్లేషించండి.

లేదా

బ్రహ్మ సమాజం, ఆర్య సమాజ ఉద్యమాల ముఖ్య లక్షణాలు, ప్రభావానికి సంబంధించి పోలికలు, వ్యత్యాసాలను తెలపండి.

5. Discuss the role of leftist parties in anti-feudal and anti-colonial struggles.

**OR**

Examine the nature and impact of the peasant movements during 1885-1947.

భూస్వామ్య వ్యతిరేక, వలసవాద వ్యతిరేక పోరాటాల్లో వామ పక్షాల పాత్రను చర్చించండి.

**లేదా**

1885-1947 ల మధ్య సంభవించిన రైతాంగ ఉద్యమాల స్వభావ, ప్రభావాలను పరిశీలించండి.

## SECTION – II

6. Write an essay on the growth of Buddhism and Buddhist Art and Architecture in Telangana region during the period of Satavahanas and Ikshvakus.

**OR**

Examine the contribution of Satavahanas for the development of Literature with proper examples.

శాతవాహనులు మరియు ఇక్ష్వాకుల కాలంలో తెలంగాణా ప్రాంతంలో జరిగిన బౌద్ధ మత వ్యాప్తి, కళలు, వాస్తు శిల్పం గురించి ఒక వ్యాసాన్ని వ్రాయండి.

**లేదా**

సాహిత్యాభివృద్ధికై శాతవాహనుల కృషిని సోదాహరణంగా పరిశీలించండి.

7. Analyse the socio-religious conditions in Andhra desa during the time of Kaakateeyas.

**OR**

Trace the growth of Telugu Literature, Art and Architecture during the rule of Qutbshahis with suitable examples.

ఆంధ్ర దేశంలో కాకతీయుల కాలంలో నెలకొన్న సామాజిక, మత పరిస్థితులను విశ్లేషించండి.

**లేదా**

కుతుబ్ షాహీల కాలం నాటి తెలుగు సాహిత్యం, కళలు మరియు వాస్తు శిల్ప అభివృద్ధిని సోదాహరణంగా సమీక్షించండి.

8. Assess the role of Arya Samaj and Brahma Samaj in the growth of socio-cultural awakening in modern Andhra.

**OR**

"The History of Telangana Freedom Struggle did not find adequate place in the History of Indian Independence Movement." Discuss.

ఆధునిక ఆంధ్రలో సామాజిక, సాంస్కృతిక చైతన్యాభివృద్ధిలో ఆర్య సమాజం, బ్రహ్మ సమాజం పాత్రను పరిగణన చేయండి.

లేదా

"భారత స్వాతంత్ర్యోద్యమ చరిత్రలో తెలంగాణ ప్రాంతములో జరిగిన స్వాతంత్ర్య పోరాటానికి సరైన స్థానం కల్పించబడలేదు." చర్చించండి.

9. Analyse the role of Andhra Mahasabha and Hyderabad State Congress in the Hyderabad State Freedom Struggle.

**OR**

Estimate the significance of Vandemataram Movement during the course of the Freedom Struggle in Hyderabad State.

హైదరాబాద్ రాష్ట్ర స్వాతంత్ర్య పోరాటంలో ఆంధ్ర మహాసభ మరియు హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ పాత్రను విశ్లేషించండి.

లేదా

స్వాతంత్ర్య పోరాట క్రమంలో హైదరాబాద్ రాష్ట్రంలో జరిగిన వందేమాతర ఉద్యమ ప్రాధాన్యతను వివరించండి.

10. Analyse the basic factors that led to the Telangana People's Armed struggle.

**OR**

There are three different opinions regarding the police action against the Hyderabad State as "Integration, Emancipation and Treachery". Critically examine the above statement.

తెలంగాణా ప్రజల సాయుధ పోరాటానికి దారితీసిన ప్రధానాంశాలను విశ్లేషించండి.

లేదా

హైదరాబాద్ రాష్ట్రంపై జరిగిన పోలీస్ చర్యపై మూడు విభిన్న అభిప్రాయాలు ఉన్నాయి. అవి "విలీనం, విమోచన, విద్రోహం." ఈ అభిప్రాయాలను విమర్శనాత్మకంగా పరిశీలించండి.

## SECTION – III

11. Explain the significance of the Preamble to the Constitution. Discuss whether the Preamble is a source of Constitutional power.

**OR**

Discuss the scope and nature of the Freedom of Speech and Expression in India. Explain the emerging dimensions of the freedom.

రాజ్యాంగంలోని పీఠిక యొక్క విశిష్టతను వివరించండి. రాజ్యాంగ పీఠిక ద్వారా ఏవైనా రాజ్యాంగ అధికారాలు సంక్రమిస్తాయా లేదో చర్చించండి.

లేదా

వాక్ మరియు భావ ప్రకటనా స్వతంత్ర్యం యొక్క స్వభావాన్ని మరియు పరిధిని చర్చించండి. ఈ స్వాతంత్ర్యం యొక్క గోచరమౌతున్న వివిధ స్వరూపాలను వివరించండి.

12. Discuss the Right to legal aid and whether it is a Fundamental Right or a Directive Principle of State Policy.

**OR**

Discuss the scope of special provisions for Backward Classes and the test to determine Backward Classes. Discuss the difference in the scope of provisions under Article 15(4) and 16(4).

ఉచిత న్యాయ సేవను పొందే హక్కును చర్చించండి. ఇట్టి ఉచిత న్యాయ సేవ అనునది ఒక ప్రాథమిక హక్కా లేక ఆదేశిక-సూత్రమా అనే విషయాన్ని విశ్లేషించండి.

లేదా

వెనుకబడిన తరగతులకు సంబంధించిన ప్రత్యేక నిబంధనల పరిధి మరియు వారి గుర్తింపునకు అవసరమైన పరీక్షను చర్చించండి. ఆర్టికల్ 15(4) మరియు 16(4) ల సంబంధిత ఉద్దేశాల మధ్య భేదాలను వివరించండి.

13. Discuss how far the 42nd Amendment which introduced clauses (4) and (5) to Article 368 prevents judicial review of Constitutional Amendments.

**OR**

Discuss if the right to vote is a statutory, constitutional or fundamental right.

రాజ్యాంగ సవరణలను న్యాయ స్థానాలు సమీక్షించేటప్పుడు, 42 వ రాజ్యాంగ సవరణ ద్వారా ప్రవేశపెట్టబడిన ఆర్టికల్ 368(4) మరియు (5) ఎంతవరకు అడ్డుపడుతాయో వివరించండి.

లేదా

ఓటు హక్కు అనునది చట్ట రీత్యా ఇవ్వబడినదా లేక రాజ్యాంగం ద్వారా సంక్రమించినదా లేక ప్రాథమిక హక్కా ? ఔనో కాదో వివరించండి.

14. It is said that basic structure of the Constitution is a myth. Explain with the help of post-1973 Constitutional Amendments.

**OR**

Critically examine the implementation of the 73rd and 74th Constitutional Amendments. How far is it effective ?

రాజ్యాంగ మౌలిక స్వరూపం అనేది ఒక మిథ్య అని అంటారు. ఈ వాదాన్ని 1973 సంవత్సరం తరువాత వచ్చిన రాజ్యాంగ సవరణల సహాయంతో పరిశీలించండి.

లేదా

73 వ మరియు 74 వ రాజ్యాంగ సవరణల యొక్క అమలును విమర్శనాత్మకంగా పరిశీలించండి. ఈ అమలు ఎంతవరకు ప్రభావవంతంగా ఉందో వివరించండి.

15. Discuss the constitutional provisions regarding State formation. Is a constitutional amendment necessary to bring a new State into existence ?

**OR**

Is the conduct of free and fair elections a basic feature of the Indian Constitution ? Discuss the significant role of the Election Commission in the conduct of free and fair elections.

ఒక కొత్త రాష్ట్రం ఏర్పడటానికి భారత రాజ్యాంగంలో ఉన్న నిబంధనను వివరించండి. ఒక నూతన రాష్ట్రాన్ని ఏర్పాటు చేయాలంటే రాజ్యాంగ సవరణ అవసరమా లేదా ?

లేదా

నిష్పాక్షిక మరియు స్వేచ్ఛాయుత ఎన్నికలు భారత రాజ్యాంగంలోని ఒక మౌలిక అంశమా కాదా అనునది వివరించండి. ఇటువంటి ఎన్నికలను నిర్వహించడంలో ఎన్నికల సంఘం యొక్క విశిష్ట పాత్రను విశదీకరించండి.

---